The First Telugu Bi weekly in Andhra Desa The only Telugu Newspaper
for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును.

సం॥ చందా రూ ౭-౦-౦ హైదరాబాదు, (దక్కన్.)
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) WEDNUSDAY 19-4-33

ఒక వారము తరువాత ప్రాశ. ప్రకటించిన తైన కాలము పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామ సం॥ చైత్ర బ॥ ౧౦॥ బుధవారము ౧౯-౪ ౧౩౪౨ ఫ॥ { సంచిక ౬౩

హైదరాబాదులోనే కాదు

వాక్స్వాతంత్ర్యము లేకుండుట

చాల భారత సంస్థానములలో కూడను

సర్వెంటు ఆఫ్ యిండియా పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

ప్రస్తుత నాగరిక దేశములోను మిక్కిలి ముఖ్యమగు వాక్స్వాతంత్ర్యమును హైదరాబాదు సంస్థానములోని ప్రజలకు నయ మేయవలసినదని చెప్పుటకై ఈమధ్య కొందరు రాయబారులు నిజాం ప్రభుత్వము యొక్క రక్షక శాఖాధికారిని దర్శించి యుండిరి. నిజాం ప్రభువుగారి హిందూ ప్రజలే [illegible] కారణభూతులు అనియు, [illegible] అనుమానింపవచ్చును. ఆ సంశయమును తీర్చుటకై [illegible] లలో మహోన్నతపదవిందిన ప్రభువుగారి [illegible] వారే యిక్కడ గలరని చెప్పవచ్చును. హైదరాబాదు సంస్థానములో బహిరంగ సభల విషయమును సర్కారు ఉండుట వలన హిందువులతో పాటు మహమ్మదీయులు [illegible] చున్నారని యిదివరకే తెలియగలదు. [illegible] ముగా మొట్టమొదట చేసిన దేమనగా, నిజాం ప్రభుత్వమువారి ఉద్దేశ్యమేమనగా బహిరంగ సభలను జరుపు విషయము [illegible] విస్తరించిన గస్తీని అమలుపరచుటవలన నిజాం [illegible] ఎలాటి బహిరంగ సభయు గాని జరుపుట అసాధ్యమైనది. [illegible] రాజకీయ సభలనైనను సరే, హైదరాబాదు [illegible] అనుమతి పొందిగాని జరుపుటకు వీలులేదు. [illegible] ౧౦ రోజులు ముందుగా దరఖాస్తు [illegible] కొనవలెను. బహిరంగ సభలను [illegible] విషయములను ఏమా [illegible] మొదలగు [illegible] గ్రహింపగలరు [illegible] కొనవచ్చును. ఇదివరకు జరిగిన వానినిబట్టి [illegible] హైదరాబాదు ప్రజల [illegible] వ్యాపారములకు [illegible] రాజద్రోహము [illegible]

గాని ఇదివరకు [illegible] పని యేదైన చేయబడియుండి తప్పులుగా [illegible] నిర్బంధముల [illegible] యుండిరి [illegible] అసలు [illegible] లేదు. రాజద్రోహ పూరిత [illegible] [illegible] ముందే లేదని రాయబారులు తెలుపుచున్నారు. ప్రజాహిత [illegible] మైన విషయములను విచారించుటకు [illegible] సంపాదవలసిన [illegible]

నిర్బంధించుటవలన [illegible] యిప్పటికి [illegible] వారిని తమయొక్క శక్తి [illegible] పాలించుచున్నారు. బహిరంగ సభలలో ప్రజాహిత విషయములను విచారించుటవలన రాజకీయ [illegible] అలవడును. రాజకీయ సభలను సమావేశపరచుటకు అటంకపరచుటకై ఇంతవరకు చేయుచున్న నిర్బంధములు చేయబడినవని అర్థమగును. రాజద్రోహమును [illegible] సభలను రాజకీయ సభలను

గలస్థలమును గ్రహించుటకు కావలసినంతశక్తి నిజాం ప్రభుత్వము నకు లేదని తెలియుచున్నది. వారికి రెండున్నొకటే, అందు వల్ల రెంటికి వాదింపవలెను.

ఈయుద్దేశము ప్రజలను ఏకీభవింపజేయుటకుగాను నిజాంగారిని ఏమనుగాని కి[illegible]గా ఎందుకు భావింపవలెను? ఏందుకన్నగా వాస్తవానికి ప్రత్యేకము ఆ సంస్థానములు పైకి రాబోలులోనేగాక ఇంకను చాల భారత సంస్థానములలో నున్నది

జర్మనీ పరిస్థితులు

ఇంగ్లాండు, అమెరికా, మున్నగు దేశములలోని యూదు లు హిట్లరు ప్రభుత్వ మునకు విదేశీయుల బహిష్కార విధి ఘంటించుటకు నాందోళన సల్పుచున్నారని కొంతమంది జర్మనీలో యూదులపై ఆగ్రహము కలిగినది. ఏప్రిల్ ౧వ తేదీని "యూదుల బహిష్కారదినము" క్రింద దేశ మంతటను పరిగణింపవలెనని నాజీ పక్షమువారు నిర్ణయించిరి కాని కొన్ని కారణముల వలన ఆ దినము ఒక్కటే బహిష్కార ప్రారంభమయ్యెను. యూదుల దుకాణము లన్నియు నాజీ సైనికుల కాపలా క్రింద నుండెను. వానికి భయ పడి యెవ్వరును యూదుల దుకాణములలోనికి అడుగు పెట్టుటకు సాహసము లేకపోయెను. యూదు న్యాయవాదులు న్యాయస్థానములలోనికి పోవుటకు వీలులేదని ఆజ్ఞ గావింపబడెను. అంతేగాక, కొందరు హిట్లరు పక్షమువారు ప్రొఫెసరు ఉన్న విశ్వవిద్యాలయము స్వాధీ నముచేసికొనిరి. అక్కడి యూదు విద్యార్థులను ప్రొఫెసరులను వెడలగొట్టిరి. ఈ బహిష్కారోద్యమము వలన మార్చి ౩౧, ఏప్రిల్ ౧వ తేదీలలో దేశమందంతటను వర్తక వ్యాపా రములు స్తంభించిపోయెను.

అమెరికా ఏకీభవ ప్రభుత్వము వారి ప్రొఫెసర్ ఐన్‌స్టీన్ గారికి బెర్లిను బ్యాంకిలో నున్న డబ్బు మొత్తములను జప్తు చేసిరి. ఐన్‌స్టీన్‌గారు ప్రపంచ విఖ్యాత జర్మను శాస్త్రజ్ఞులు. ఒకసారి నోబులు బహుమానము పొంది నవారు, ప్రస్తుతము వీరు అమెరికాయందున్నారు. హిట్లరు ప్రభుత్వ చర్యలను తీవ్రముగ ఖండించినందుకే వీరు దానిప్రబల క్రోధమునకు గురియైరి.

ఇప్పటికే తనకున్న ప్రజాస్వామ్య నిరంకుశాధికారము చాలక నాల్గేండ్లు, హిట్లరు ప్రభుత్వము జర్మను పార్లమెంటునుండి నూతన అధికారములను పొందుచున్నది. ఇకముందు తీవ్రమైన రాజకీయ నేరములకు మరణశిక్ష విధింపబడునట. ఈ నూతనశాసనము ముందుగ పార్లమెంటు భవనమును విధ్వంసము గావించిన వారిపై ప్రయోగింపబడునట.

ఈ తీవ్ర నిర్బంధ విధానమువలన రష్యా, జర్మనీలకే మధ్యనున్న పోరాటము పోవునేమోనని పలువురు భయపడు చున్నారు. జర్మను ప్రభుత్వమువారు కమ్యూనిస్టులను పట్టి బాధ లిడ్డుచుండె, ఈమధ్య నొక బహిరంగ ఉపన్యాసమున హిట లరుగారు రష్యాలో స్వేచ్ఛగ నుండుటకన్న జర్మనీలో కారా గారమున నుండుట సుఖతరమని పలికియుండిరి. ఇది సోవియటు ప్రభుత్వమువారికి కోపమును కలుగజేసెను. రష్యా వారు [illegible] కార్యాలయమున సోదా చేయించి [illegible] చేసిరని సోవియటు ప్రభుత్వమువారు [illegible]చున్నారు

రష్యాపై కోపము పెరుగుచున్నను హిటలరు ప్రభుత్వ ము ఇటలీ స్నేహమును సంపాదింప యత్నించుచున్నది ఇది కడు సహజమే. [illegible] గారి ఫాసిస్టు సిద్ధాంతములనే హిట్లరుగారు జర్మనీలో ప్రవేశపెట్టి యత్నించుచున్నారు. జర్మను ప్రభుత్వపు [illegible] ఇటలీ [illegible] గారు త్వరలో ఇటలీ పోయి [illegible] తో ప్రభు త్వముల [illegible] " (Four Poger Pact) గూర్చి చర్చించు[illegible]

విదేశ ప్రభుత్వములతో సంబంధ బాంధవ్యము లెట్లు న్నను జర్మనిలో నాజీ పక్షీయుల జీవితము కడు సుభిక్షముగు చున్నది. ఈబాధను పడలేక విదేశములకు లేచి పోవలయు న్నవారికి సహితము నిరాటంకముగ ప్యాసుపోర్టులు యివ్వ బడుటలేదు. ఏ వర్తకుడు దేశస్థుడైనను విదేశముల కేగినచో హిట్లరు పరిపాలనను ఖండించుచు ప్రచారము సల్పునని యను మానము తగిలినచో వానికి ప్యాసుపోర్టు నివ్వరట.

హిండెంబర్గుగారు హిట్లరుగారి తీవ్రతను కొంతవరకు తగ్గింతురని ప్రారంభములో పెక్కురు తలంచిరి. కాని వారియాశ లడియాసలయ్యెను.

ఇట్టివారితోపాటు కెయిజరుగారు సహితము ఆశాభం గులైరి. ప్రభుత్వాధికారమునకు వచ్చినంతనే హిట్లరు తనకు రాజ్యాధికారము నిచ్చునని కెయిజరు ఆశపెట్టుకొనెను. కాని ఆయన తన పక్షమునుండి సహితము హిట్లరుగారితో సంభాషించి విషయము జర్మనికి పంపెను. కాని హిట్లరుగా రిప్పుడీ మిప్పటిలో దీనిని గూర్చి ఆలోచింపలేమని చెప్పిరి. "ఇప్పటిలో" అనుపదమునకు రాజకీయ పరిభాషలో "ఎప్పటికిని" అను అర్థముగలదని కొందరభిప్రాయ పడు చున్నారు.

పట్టిమాట

రాజప్రతినిధికి మహాత్ముని జాబు

హారింమెంబరు ప్రకటన

ఏప్రిల్ ౧౧వ తేదీనాడు అసెంబ్లీ సభ సమావేశమైన సమయమున [illegible] గారు కొన్ని ప్రశ్నల నడిగి ఉత్తరము కోరెను "మహాత్ముడు రాజప్రతినిధిగారికి వ్రాసిన జాబు లో తెలుపబడినదని "నేషనలుకాలు" పత్రికలో ప్రకటింప బడిన, [illegible] సూచనల గూర్చిన యభిప్రాయములను ప్రభుత్వమువారు [illegible] ఆటువంటి జాబు ఏదైన ను మహాత్ముడు రాజప్రతినిధిగారికి పంపెనా? అట్లైన దానిలో [illegible] మున్నిటిని ఈ సభవారికి తెలు పవలసినది. కాంగ్రెసువారు [illegible] తో గాంధి మహాత్ముడు [illegible] చుటకు అవకాశముల నిచ్చుటకు ప్రభుత్వమువారు సిద్ధముగ నున్నారా? గాంధీ మహాత్ముడు చెప్పినదానిని [illegible] కాంగ్రెసువారిని జైళ్లనుండి ప్రభుత్వమువారు విడుదల చేసెద రా?" అని బి. దాసుగారడిగిరి.

హారింమెంబరగు హేయిగుగారు క్రిందివిధముగ జవా బిచ్చిరి. "నేను బొంబాయి క్రానికలు పత్రికలో వెలువడు ప్రకటింపబడిన పెద్దవ్యాసమును గూర్చియే మాట్లాడెదను. తక్కిన పత్రికలలో ప్రకటింపబడినవి దాని సంగ్రహములు గాంధిగారు రాజప్రతినిధిగారికి [illegible] పంపవలసినదని కోరెడి వారు పంపిన స్టేట్మెంటులోని ముఖ్యభాగము లను ప్రజలకు తెలు పగల్గినట్లు బొంబాయి క్రానికలు పత్రిక చెప్పుచున్నది అం దేమియు సత్యములేదు. ప్రస్తుతస్థితిని గూర్చి గాని మూడవ సంప్రదింపుల సమావేశము ఏర్పడి తెల్లకాగితములో చెలుప బడిన సూచనల గురించిగాని రాజప్రతినిధిగారు గాని యిండి యా ప్రభుత్వమువారు గాని గాంధీగారి అభిప్రాయమును అడుగలేదు. గాంధిగారు తమంతట తామే ఏస్టేట్మెంటును గాని రాజప్రతినిధికి గాని యిండియా ప్రభుత్వమునకుగాని పం పలేదు. బొంబాయి క్రానికలు కథ మూల మంతయు అసత్య ము గనుక దానికి సంబంధించిన చిన్న విషయములను గూర్చి నేను చెప్ప బంలేదు. ఏప్రిలు ౧వ తేదీనాడు నేను ప్రకటిం చిన ముఖ్యపద్ధతికి భంగము యిప్పుడు మరేదియు చేర్చుటకు లేదు." బొంబాయి క్రానికలులోకి అవిషయ మెట్లొచ్చినదో కనుగొని నిదర్శనము పక్షదులుగా అపని నేను చేయజాలనని హారింమెంబరు చెప్పెను.

అంతర్జాతీయ వాణిజ్యమండలి యొక్క భారతజాతీ యోపసంఘము కలకత్తా దాని వార్షిక సాంవత్సరిక సమావేశ ములో అధ్యక్షత్వము వహించిన సెట్ కస్తూరభాయి లాల్భా యి ప్రపంచము నాతల జన్య ఎట్టి కోవలమునవి వ్యా యాము ఆనుకూల్యము ఆనుభూతముచే సాధనములనియు, సెల్ల కాగితమందలి సూచనలు ఒకజాతిపై మరియొక జాతియొక్క అధికారమును బలవంతముగ నుంచుచున్నవనియు, ప్రస్తుత గం డరగోళమును పోగొట్టి స్వతంత్రపద్ధతిని ఏర్పరచుటకు వ్యాపా రము చేయువారందరుకు నిసి పనిచేయవలయుననియు చెప్పెను

గొప్ప పరిపాలకుడు

గవర్నరు జనరలుగారి ఎ ... టు చే ... ప్రశంస

—

పశ్చిమ భారతీయ సంస్థానముల యొక్క ... సాధార ... గి జేటులో గవర్నరు జనరలుయొక్క ఏజెంటు అగు ఆనర బులు లాటిమరుగారి సంతకముతో ప్రకటింపబడిన ... నంటు ... న్గులు ఘనవతగారి వచిన ... రాజశ్రీ రంజిత్ సింగ్జీ జ. వ. యన్ ... నవనగరు మహారాజాజం సాహెబు ... ది యొక్క ప్రకటన చేయబడి యున్నది మహరాజుగారు ఏప్రిలు ... వ తేది ఉదయము ౫ గంటలకు ... వారికి ౬౦ యేండ్ల

"వారు ౧౯౦౭ ... ౧౧ వ తేదివారు గద్దె ... స్వరలో గొప్ప పరిపాలకుడని చూపించిరి. జేడి ... వద్ద వారు ఏర్పరచిన రేవు మంచి వృద్ధియందున్నది. వారు జమ్నగరమును విశాలమైన వీథులును అందమైన యిండ్లును గల గొప్ప నగరముగా మార్చిరి. అటువంటి రోడ్లు యిండ్లు యిండియాలోని నగరములలో తక్కువ. వారి క్రికెటు ఆట ప్రపంచప్రసిద్ధము. వారు కళాపోషకులు. ప్రపంచమంతటను వారికి ప్రేమించు మిత్రులు గలరు. ౧౯౨౭ లో నానా రాజ్య ప్రముండలికి ఛాన్సెలరుగ నుండిరి. వారి జ్ఞాపకార్థమై ఏప్రిలు ౩ వ తేది సోమవారము ఏడెన్సులోని ... అఫీసులను మూయబడినవి"

—

పాశ్చాత్త్యులలో యిండియాకు ప్రతికూల ప్రచారము నెదుర్కొనవలసిన పద్ధతి

— —

టాగూరు మహాకవి సూచన

—

పాశ్చాత్త్య దేశములలో యిండియాకు ప్రతికూలముగ జరుగుచున్న ప్రచారము నెదుర్కొని పోరాడవలసిన అవసరమునుగూర్చి శ్రీయుత వి. జె. పటేలుగారు లండనులో ... సభాపతియు సభ సమ్మేళనమని డాక్టరు రవీంద్రనాథ టాగూరుగారు అభ్యోనియేటెడు ప్రెస్సునకు తెలుపుచున్నారు ... మన కథుపుమాటలను తెలుపక ప్రస్తుతము దేశము ... స్థితి ... విషయములను అంకెలను మాత్రమే గుర్తుగా తెలియజేయవలెను. యథార్థమును మరియొక విధమున చెప్పుటవల్లగాని దానిని పూర్తి అణచివేయుట వలన గాని యిండియాకు హాని కలుగును. కాబట్టి ఈ రెండు విధములగు ప్రచారములలో మనము స్వకీయ ... యిండియా ... గాంధి మహాత్ముని జీవి ... దానిని జేయుటకును యిండియాలో లక్షలకొలది ... మహాత్మునికి ... చేయుచున్న ... మనకు మహాత్మునికిని గొప్ప అభిప్రాయభేదము ... వారి విరూపింపబడుటకును యూరపులో ... తత్వములను టాగూరుగారు ఖండించుచున్నారు

ఈకాలములో ... కీయ విషయములకును ... రాజకీయ విషయము లో ఒక సాధారణమైన ... శకలము ప్రపంచమందు ఎంత ... గల ప్రభుత్వమైనను ... ధారణముగా యితర మానవులు సాయములేనిది ఈ ... యిండియాను విరుద్ధముగ జరుగుచున్న ప్రచారమును ... తోడుగా నున్నదో మన ... అయితే ... మంచి ద్రవ్యసహాయము కలదని ... యున్నది అంత భయంకరమైన ప్రచారమును పో ... యున్నట్లు ఎవరో కొందరు గొప్పవారు ఆ ... లను పోయి ... కొన్ని తాత్కాలికముగ ...

అందు ఉపన్యాసము లిచ్చినమాత్రాన శాశ్వతమైన ప్రయోజనమేమియు నుండదు. నిజముగా అవసరమైన దేమనగా పాశ్చాత్త్య దేశములలో అప్పుడప్పుడు యిండియా విషయముల ను వ్యాపింపజేయుటకు కేంద్రస్థానము లుండవలెను. ఆస్థానములనుండి యిండియా తన ప్రార్థనలను తన తలంపులను విదేశీయులకు తెలుపుటకు అనుకూలమైన యేర్పాటు లుండవలెను."

—

కాంగ్రెసుమాట తెలుపరాదు

—

"ఫ్రీప్రెస్సు జర్నలు"కు నిర్బంధములు

—

బొంబాయి పోలీసుకమిషనరగు సర్ పాట్రిక్ కెల్లీ గారు "ఫ్రీప్రెస్సుజర్నలు"యొక్క సంపాదకుడగు సదానందముగారికిని, ప్రింటరు పబ్లిషరు అగు డి. యస్. నాయక్ గారికిని ఆ పత్రికయొక్క ప్రచురణవిషయమున కొన్ని నిర్బంధముల విధించు నోటీసును జారీచేసిరి.

ప్రజలక్షేమమునకు లేక శాంతిని భంగకరమగు ఒక్క వ్యాపారమునకు తోడ్పడుచున్న సదానందముగారును, డి.యస్. నాయక్ గారును ప్రవర్తించిరని తాను నమ్ముటచే, బొంబాయి ప్రత్యేకాధికారముల చట్టము, ౧౯౩౨ యొక్క ౪ వ సెక్షను లోని (౧) వ సబ్సెక్షను ననుసరించి ఆ నిర్బంధముల విధించు నోటీసు నిచ్చుచున్నాడని పోలీసుకమిషనరుగారు నోటీసులో ప్రారంభమున తెలుపుచున్నారు. ఆనిర్బంధములు దిగువ వివరింపబడియున్నవి.

(క) క్రింద తెలుపబడినట్టి విషయములనుగాని ప్రచురింపరాదు.

(౧) ఎటువంటిదైనను కాంగ్రెసు ప్రచారము, అరెస్టు చేయబడినవారి సందేశములుగాని యిందు చేయను.

(౨) జైలులో నిర్బంధింపబడియున్నవారు పంపినట్టి లేదా వారు పంపినారని చెప్పబడునట్టి సందేశములు.

(౩) ప్రభుత్వమువారిని గూర్చిగాని ప్రభుత్వాధికారుల నుగూర్చిగాని నిందించిన విమర్శలు.

(౪) రాజకీయ వ్యక్తులగూర్చి అంశయోక్తులు

(౫) శాసనోల్లంఘనమును వృద్ధిచేయుటకు ఏర్పాటు చేయబడినట్టి సభలనుగూర్చిగాని, ఊరేగింపులనుగూర్చిగాని, యితర వ్యాపారములనుగూర్చిగాని నోటీసులుగాని ప్రకటనలు.

(౬) కాంగ్రెసుపనులలో పాల్గొనిన వారియొక్కగాని, అసందర్భముగ అరెస్టు చేయబడిన వారియొక్కగాని లేక గాయపరచబడిన వారియొక్కగాని శవములయొక్కగాని ఫోటోగ్రాఫులనుగాని అటువంటివ్యాపారములకు సంబంధించిన వివరములయొక్క ఫోటోగ్రాఫునుగాని,

(౭) ౧౯౩౨ జనవరినాటి యిండియా గెజెటులో ప్రకటింపబడినట్లు అఖిలభారత కాంగ్రెసుకమిటీయొక్క వర్కింగు కమిటీయొక్క కార్యములకు తోడ్పడునట్టి మరియేవిషయమునుగాని. (౮) శాసనోల్లంఘనమునకు ప్రోత్సాహమిచ్చు విషయముగాని చేయరాదు.

ఈనోటీసు ౧౯౩౩ ఏప్రిలు ౧౦ వ తేది వేసియున్నది.

—

జర్మనీకి యూరపు జవాబు

—

యూదులను బాధించినందుకు ప్రతిఫలము

—

ఐన్స్టీను అను ఆయన సుప్రసిద్ధ తత్వవేత్త. గణిత శాస్త్ర ప్రవీణుడు. యూదుల జాతిలో జన్మించి జర్మనీలో ప్రసిద్ధికెక్కెను. హిట్లరుగారి అధికారము నిరంకుశమై జర్మనీలో యూదులను లేకపోవ బాధ ... వారు హింసింపబడవలసివచ్చెను. ఐన్స్టీను గారప్పుడు అమెరికాలో నుండెను. వారు తమ జాతివారికష్టములను విని సహింపలేక తాను జర్మనికి పోకూడదని నిశ్చయించుకొనెను. ఇప్పుడు ప్రాన్సు ... అవకాశము ... ఇప్పుడు ... పుట్టినట్లు, ఐన్స్టీనుగారికై క్రొత్తగా గణితశాస్త్ర ... దవి నొకదానిని ఏర్పరచినది. ఈ ... ప్రకటించారు.

ఇదియుగాక ప్రిటిషు ... లలోకి కొందరిని యూదులను రానిచ్చుటకు ... వారు జర్మనీలో బాధలను సహింపలేనివారు ... రచటికి పోవచ్చును.

—

సన్లైఫు అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

ప్రజాసేవ యందలి సాహస కథనము

కనడాలో ౧౮౬౫ లో ఇన్కార్పొరేటు అయి ౧౮౭౧ లో పని ప్రారంభించినది

౧౯౩౧ లోని అభివృద్ధి			౬౦ ఏండ్ల అభివృద్ధి
అమలులోనుండు అస్యూరెన్సులు	...	...	రు. ౮,౩౫,౯౧,౧౫,౨౫
చెల్లింపవలసిన క్రొత్త అస్యూరెన్సులు	...	...	,,౧,౪౪,౬౪,౦౮,౭,౮౦
మొత్తము ఆదాయము	...	...	,, ౫౩,౬౦,౮౮,౯౮౩
మొత్తము వ్యయము	...	...	,, ౩౯,౦౪,౮౫,౪౨౮
పాలసీదార్లకు పేమెంటులాభములు (౧౯౩౧)	...	...	,, ౨౫,౦౯,౬౪,౯౪
ఈ అస్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు పేమెంట్లు లాభములు		... ...	౧,౬౫,౪౭,౫౨,౬౧౬
అధికము, సంభావ్యత, రిజర్వు	...	...	౫,౭౮,౮౧,౩౬౬
మొత్తము అప్పులు (చెల్లించినకాపిటల్ స్టాకు కలసి ..		...	౧,౬౫,౩౯,౧౧,౬౬౦
అస్సెట్సు (౩౧ డిసంబరు ౧౯౩౧)	...	...	౧,౭౧,౧౭౯౩,౦౨౭
ఫండ్సు	...	...	౧,౬౩,౩౭,౨౦,౪౪౨

౯౩౦౬౦జనులుకాంగ్రెయాలోరు ౨౭౯౭౩౮౬౬ మొత్తముచే రక్షింపబడువారి కంత్య ము నియ్యబడును } రూ ౨౮ ౨౨౯ ౪౧౯౧౧లో పాలిసీదార్లకు డివిడెండుగా అలాటుచేయబడినవి.

కంపెనీకి బొంబాయి కలకత్తా ఢక్కా లాహోరు లక్నో మద్రాసు కొలంబో, రంగూనులో ఆఫీసులుగలవు

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంట్లు కావలయును

అన్ని వివరములకు,— ఎ కె. హార్వే

చీఫువజంటు 2095 సుప్రిమ్ స్ట్రీటు సికింద్రాబాదు

తెలుగు టాకీలు

డాక్టర్ యస్. పి. చిరాగ్ డైరెక్టర్
స్టేట్ ఫిల్మ్స కార్పొరేషన్ లిమిటెడ్

"దేశ భాషలయందు తెలుగు లెస్స" యని శ్రీకృష్ణదేవరాయలు ప్రశంసించిన తెలుగు భాషలో టాకీ ఫిల్ములు అనేకములు వెలువడుచుండుట మన అదృష్టము. ఈ టాకీలింతవరకు నెలకొనిన స్వల్పకాలములోనుండి మాకు మాత్రమే మన హైదరాబాదు నగరమందు ప్రదర్శింపబడిన వి ఫిల్ము విమర్శించుట ప్రారంభించితిమి.

ప్రహ్లాద, భారతము మొదలైనవి సిద్ధపరచిరి. ఇత్యాది శెట్టిగారు డైరెక్టర్ చేసిరి సురభి కమలాబాయి లీలావతి దేవిపాత్రము, హిరణ్యకశ్యపుని పాత్ర వి. సుబ్బారావుగారు వహించిరి శ్రీ శెట్టిగారికి దాదాపు వత్సరముల [illegible] అనుభవమున్నది [illegible] (ప్రొడక్షన్)లో [illegible] తని కెట్టి సహాయములు కల్పించిరో, [illegible] ఫిల్ము సిద్ధపరచిరో శ్రీ శెట్టిగారి గౌరవమునకు [illegible] గునదేను.

శ్రీరామ పాదుక పట్టాభిషేకము సాగర్ మూవీటోన్ వారు సిద్ధపరచిరి దీనిని డైరెక్టు చేసిన మహాశయుడొక గొప్ప ఫిల్ము విమర్శకుడు, సినిమా శక్తి [illegible] కమలాబాయి సీతాదేవి పాత్రవహించెను. లీలావతి పాత్రకన్నను సీతాదేవి పాత్ర ఈమెకు తగియుండెను. ముఖాభినయము, సంగీతము, వక్తృత్వము అతి వినోదము నుండినను, [illegible] కల్పించినది [illegible] ప్రవేశము [illegible] గలదు [illegible] సహజము. శ్రీరాముల పాత్ర [illegible] నారాయణగా [illegible] మిక్కిలి సమర్థతతో పాత్ర నిర్వహించిరి. [illegible] జాతి [illegible] సీతాదేవిపాత్ర [illegible] పాత్ర [illegible] సమానముగా యుండెను [illegible] పాత్ర సుందరమ్మయని పలుకబడిన మిస్సెస్. [illegible] ఆ [illegible] యించెను ఈమె మిక్కిలి శ్రద్ధవహించి సక్రమముగా [illegible] పాత్ర నిర్వర్తింపగలిగెను. [illegible] ముఖ్యపాత్ర [illegible] ఫిల్మ్సకు [illegible] ఆంధ్ర స్టేజిపైన [illegible] వహించి [illegible] గాన [illegible] విజనాదముతో ప్రకటించి ముఖ్యపాత్ర [illegible] కమ్మలా [illegible] గలరు.

సాధ్వి [illegible] ఫిల్ముకంపెనివారి యుత్పత్తి. సి. పుల్లయ్యగారీటాకీకి డైరెక్టు చేసి [illegible] ప్రోత్సాహమున [illegible] ఆనాథజనితో [illegible] శ్రీమాన్ [illegible] యువపాత్ర [illegible] కౌశల్యముతో ప్రకటించిరి సావిత్రీదేవి పాత్ర మిస్ రామ తిలకమునకు యియ్యబడినది. ఈమె [illegible] పాత్ర బాగుగా అనుసరించినది యస్. సుబ్బారావుగారు పాటలు పద్యములు బహు రమణీయముగా [illegible] మెప్పు [illegible] పాత్ర [illegible] యినది. మిగత నటకులందరు యీ ఫిల్ములో [illegible] టాకీకొక స్టాండర్డును గొనితెచ్చిరి. [illegible] సోదరుల సహాయ్యముతో ఫిల్మునకు విజయముచే [illegible] దీనితో [illegible] ఆంధ్రులకు [illegible] నే వాంధ్రుల [illegible] విశేషముగా [illegible] అర్పించుచున్నాము.

ఇండూరును మదరాసీ మంత్రి

ఇదివరకు మదరాసు [illegible] యస్. వి. రాఘవన [illegible] ఇండూరు [illegible] విచారించు [illegible] యమింపబడెను.

సోదరసంఘములకుతోడు

సియాతెగవారి పద్ధతి

[illegible] గత వ శేదివారు ప్రారంభమైన అఖిల భారత సియా మహాసభయొక్క సమావేశమునకు అధ్యక్షత వహించిన [illegible] మహమ్మద ఆకరహుసేను గారు, "ఇండియాలో సోదరసంఘములను తోడ్పడుట సియాలకు మొదటినుంచి పద్ధతియై యున్నది ఇంతవరకు వారివిభాగమునుగూర్చి [illegible] నిర్ణయింపగలవు" అని చెప్పిరి. సియా మహాసభయొక్క మూడుసభలను, ఒక్కొక్క [illegible] బాగుచేసినపనులను వర్ణించి సియా తెగవారి వివిధసంస్థలను ఐకమత్యము పొందింపవలసిన అవసరమును అధ్యక్షుడు సూచించెను. సమాలోక్నలలో పోలీసువారి అత్యాచారములను దూషించి, [illegible] జరిగిన [illegible] చేసిన ఆందోళన సర్పిత గుణపాఠమును [illegible] ప్రభుత్వము [illegible] అధ్యక్షుడు ఆశించెను. "ఈ [illegible] ములో ఆత్మరక్షణయందు సియాతెగవారికి గొప్పసామర్థ్యముగలదని వారి గతచరిత్రయే దీనిని తెల్లముచేయుచున్నది" అని అధ్యక్షుడు ముగించెను

అంతట ఆహ్వానసంఘముయొక్క చేర్మను [illegible] సంఘమ్మదహూసేను గారు ఉపన్యసించిరి. [illegible] సత్సావనను స్థాపించుటకు సాధ్యములన్నియు [illegible] మార్గమున అభివృద్ధికి [illegible] చేయుటకు ఒక తెగవారికి మరియొక తెగవారికి సరియైన సహకారభావమును కలుగజేయుట [illegible] సియాలు [illegible] రాజ్యాంగసభ లో వారి [illegible] ప్రత్యేకంగా [illegible] ప్రభుత్వమువారు [illegible] స్పష్టము చేయకపోవుటవలన [illegible] హిందువులనుండి [illegible] అల్పసంఖ్యాకులగు సియాల [illegible] సంరక్షణ [illegible] హుసేను గారు చెప్పిరి

బెంగాలులో పెద్ద తుపాను

గత గురువారము ఉదయము ప్రారంభమై బెంగాలులో పెద్ద తుపాను భయంకరమైన నాశము గావించినది. మనుష్యులు పశువులు ప్రాణముల కోల్పోయెను. గుడిసెలు నేలమట్టమయ్యెను. [illegible] స్తంభములు క్రిందపడెను [illegible] ఆలస్యమయ్యెను, [illegible] భంగము [illegible] అన్నివిధముల బెంగాలుకు కొంతకాలము యితర ప్రదేశములతో సంబంధము లేకుండుట తప్పదయ్యెను.

జపానుపై [illegible]

ఆస్ట్రేలియాలో జపాను [illegible] ఆస్ట్రేలియా [illegible] అభివృద్ధికి ఆటంకమేర్పడు [illegible] క్రేతల [illegible] విశేషముగ ఆస్ట్రేలియాలోకి [illegible] ప్రభుత్వము వారు వెంటనే ప్రయత్నింపవలసినదని, [illegible] జపాను సరకులవల్ల ఆస్ట్రేలియా పరిశ్రమల [illegible] కలుగుచున్నదో గమనించనిదిగాని ఆస్ట్రేలియా ప్రభుత్వము వారు ఏచర్యను [illegible] ఆస్ట్రేలియా ప్రభుత్వము [illegible] జపాను సరకులను రానియకుండ నిర్బంధించినచో బ్రిటీషువారికి అనుకూలము.

బొంబాయి మిల్లు పనివాండ్ర సమ్మె యత్నము

బొంబాయి మిల్లుల యజమానులు యింతవరకు ఉండిన [illegible] మిల్లులలో పనిచేయు వాండ్రు సమ్మె యత్నమునకు [illegible] చున్నారు. పనివాండ్ర [illegible] నుండి గిర్నికమ్మగారు యూనియను ఒకటి [illegible] ఆ యూనియను యొక్క నాయకులు [illegible] దినాడు సాయంత్రము బొంబాయిలో రెండు [illegible] సభ [illegible] జరిపి [illegible] పనివాండ్రందరు కలసి సమ్మె కట్టవల [illegible] యవసరము వచ్చునని సూచించిరి. అందుకై యిప్పటి నుంచియే వాలంటీర్లను చేర్చుకొనుటకును సమ్మెకాలమున [illegible] డబ్బు ప్రోగు చేయుటకును యత్నములు గావింపబడుచున్నవి.

చేనాజపాను సంబంధములు

[illegible] జపాను చీనాతో ఘోరయుద్ధము చేయుచు [illegible] ఇంతవరకును జపానే గెలిచినది. అనేక [illegible] ఇప్పటను [illegible] చీనాలో యుద్ధము [illegible] గ్రేటువాలుకు [illegible] పురములను జపానువారు ఆక్రమించిరి. జపాను వాయు విమానములు [illegible] ౨౦ మైళ్ళ మార్గములో [illegible] బాంబులను వేయుచున్నారు. [illegible] జపాను సేనలు చీనాలోకి [illegible] గ్రేటువాలుకు [illegible] ప్రకటించుచున్నవి. ఇది [illegible] చీనాదేశము మాంచూకోను స్వతంత్ర [illegible] కరించుటకు యిష్టపడినట్లున్నదని తెలిసెను. [illegible] చీనా విశ్వాసముతో [illegible] తెలియవచ్చుచున్నది, చీనా [illegible] స్వా[illegible] చెప్పెదరా?

స్థానిక వార్తలు

శిశుహత్యచేసిన యువకునికి యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్ష

గతవారము గురువారము ఏప్రిలు ౧౩ వ తేదినాడు సికింద్రాబాదు జిల్లాకోర్టులో జరుగు విచారణలో సెషన్సుజడ్జిగారగు శ్రీ కె. ఏ. పక్షీశు, బి. ఏ. బి. యల్. గారు శిశుహత్యాభియోగములో తీర్పు చెప్పిరి. పెరుమాళ్ స్వామియను క్రైస్తవయువకునికి ఇండియన్ పీనల్‌కోడు ౩౦౨ వ సెక్షను ననుసరించి యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్ష విధింపబడెను.

ప్రాసిక్యూషనువారి కేసు క్రిందివిధముగ నుండెను. ముద్దాయి పెరుకోలములో వెంకటమ్మ అను యువతితోగూడ నా[illegible] ఆరోగ్యశిబిరములలో నివసించుచుండెను. [illegible] శిశువుయొక్క తల్లి శిశువును శిశుపుత్రికి అప్పగించి ఒయుట పోయెనట. ఆమె తిరిగివచ్చినప్పుడు [illegible] కనబడలేదు. [illegible]

శ్రీశారదాసంఘ ప్రథమ వార్షికోత్సవము

(బా లటేజ్‌కు)

సికింద్రాబాదు స్త్రీల శారదాసంఘము యొక్క ప్రథమ వార్షికోత్సవము, సికింద్రాబాదు [illegible] పరోపకారిణీ బాలికా పాఠశాలలో మీటింగు ౧౮ వ తేది సాయంత్రము జరిగెను. అన్ని వర్ణముల కులములకు చెందిన ౨౦౦ మంది స్త్రీలు ఆనందముగ ఉత్సవమునకు వచ్చియుండిరి.

ముందుగ కుమారి కె. భారతమ్మయొక్క ప్రార్థనతో అనాటి కార్యక్రమము ప్రారంభమయ్యెను. పిమ్మట [illegible] శ్రీమతి వి. [illegible] శారదాంబ అధ్యక్షత్వమునకు కోరబడెను. ఆమె సదరు సంఘమును ఎట్టి పరిస్థితులలో స్థాపించినదియు, ఆసంఘము ఏమిపనులను సాధించినదియు, సికింద్రాబాదు స్త్రీ జనమునకు దానివలన యెంత మేలైనదియు, అన్ని తెగల స్త్రీల సహకారమునకు [illegible] నదియు వర్ణించెను. [illegible] పరోపకారిణీ బాలికా పాఠశాల విద్యార్థినులు సంగీత [illegible] శ్రీమతి శారదాంబయొక్క కోరికను శారదాసంఘము యొక్క పనులను వర్ణించుటకై [illegible] దానిని విజ్ఞాపనముతోటి పాడి[illegible]

పిమ్మట శ్రీమతి సీతమ్మగారు సంఘమ యొక్క [illegible] తెలుగులో చదివిరి [illegible] తెలుగులో [illegible] ౧౯౩౮ వ తేదినాడు స్థాపింపబడెను. [illegible]

కా. మొత్తము రూ. ౧౪౭౬-౧౩-౦ చందాలవలన వసూలు చేయబడెను. అందులో సేవకార్యములకైన ఖర్చులు, [illegible] పుస్తకములు, [illegible] యింకను యితరములు కొనుటకైనమొత్తము రూ. ౧౧౩-౫-౦ ఖర్చు చేయబడినది.

కార్యదర్శి నివేదిక చదివినతరువాత పసుపు కుంకుమ, పండ్లు, పూలు వగైరా, మిఠాయి మొదలగునవి పంచిపెట్టబడెను. అంతటితో సభముగిసెను.

సరోజని నాయుడుగారు హైదరాబాదుకు

సరోజని నాయుడుగారు ౧౩ ఏప్రిలు తేదిన, వరంగల్ పేట మార్గమున హైదరాబాదుకు దయచేసిరి. ఎనిమిదిన్నర గంటలకు [illegible] దగ్గర, ఎనిమిది గంటల నలుబది నిముషములకు [illegible] స్టేషను మోటారు ద్వారా వచ్చిరి. స్టేషనులో [illegible] మేజరు నాయుడుగారు వారి యుక్త కుమార్తెల యుక్తముగా నిరీక్షించుచుండిరి. హైదరాబాదు రాష్ట్రమునకు చెందిన వారికవ నివాససంఘము పక్షమున, సరోజనిదేవి గారు పుష్పహారాలంకృతులు గావింపబడిరి. సరోజనిదేవిగారింకను పదిహేను దినములు హైదరాబాదు పట్టణమునందు నివసించెదరని తెలియుచున్నది. [illegible] ఎండకాలమునకు వేసవికాల [illegible]

శ్రీకృష్ణ విలాససభ బందరు

కాళిదాస, తెనాలిరామకృష్ణ మొదలుగాగల నాటకములను ఆంధ్రదేశమునందంతటను ప్రదర్శించి అనమాన ప్రఖ్యాతిగాంచిన పై కంపెనీవారు కొద్దిరోజులలో హైదరాబాదు, సికింద్రాబాదునకు వచ్చి శ్రీ [illegible] చే రచింపబడిన నారదవివాహము అను నూతన నాటకరాజమును యింకా కొన్ని నాటకములను ప్రదర్శింపనున్నారని తెలియుచున్నది.

ప్రకటన

మా పత్రికకు క్రింద దెలిపిన స్థలములలో విలేఖరులు కావలెను:—

మహబూబునగరు	గద్వాల
వరంగల్లు	ఆలంపురం?
కరీంనగరము	వనపర్తి
మెదకు	కొల్లాపురము

వివరములకు వ్రాసి కనుగొనుడు.

సంపాదకుడు

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ చైత్ర ౧ం

బుధవారము

రెండవ హరిజన దినము

ఏప్రిలు ౩ం వ తేదినాటి ఆదివారము ఈ ఏప్రిలునెలలో కడపటిది. గాంధిమహాత్ముని యిట్టికే లకు ఈ రోజును రెండవ హరిజన దినముగా నియమించినారు. ఎట్టి కీలకిని చెప్పుట యెరుగని యము గవచ్చును. హరిజన పత్రికలో ఈ రెండవ హరిజన దినమును గూర్చి గావించిన ప్రకటనలో మహాత్ముడు యిదివరకు డిసెంబరు ౧౮ వ తేదినాడు జరిగిన మొదటి హరిజన దినము తృప్తికరముగ అనుసరింపబడలేదని గాంచిన దెలుపుచున్నారు. అందువలన రెండవ హరిజన దినమును నిర్వహించుటకు నియమించిన వారు అమృతలాలు థక్కరుగారు మా ప్రాంతములో ఒకరని మాపజాలకున్నారు. అయినను అమృతలాలు థక్కరుగారి ప్రోత్సాహముచే ఈ ఏప్రిలు నెలయొక్క తుదిభాగమువారముగా రెండవ హరిజనదినము గా స్థాపించి హరిజన పత్రికలో నక్క ప్రకటనను గావించినారు. భారతీయ లందరును అంతటి యీ దేశములను ఆచరించెదరని నమ్ముచున్నాము.

ఆ దినమున ఉదయము ౫ గంటలనుండి చేయవలసిన కార్యక్రమమును మహాత్ముడు తన ప్రకటనలో వ్రాయుచున్నారు. మొదట ప్రార్థన జరిపిన తరువాత, వారి వారి శక్తినిబట్టి, కొంత డబ్బునో, గుడ్డలనో, లేక ధాన్యమునో ముడుపుగ నుంచవలెను. ఆదినము భంగిలు చేయుపనిని కుటుంబమువారే చేసికొనవలెను. ఇందువలన భంగీల కష్టమును అందరును గ్రహింపగల్గుటయే గాక ఆకష్టమును సుఖముగ జేయుటకు ప్రయత్నింప వలెను. అందరికి బుద్ధిపుట్ట వచ్చునని మహాత్ముని నమ్మకము.

ఇట్లు వ్యక్తులకు కర్తవ్యమును విధించి, పిమ్మట మహాత్ముడు సాంఘిక కర్తవ్యమును విధించినారు. ప్రతివారును హరిజనోద్ధరణమునకై విరాళములను ప్రోగుచేసి తమ యూరిలోనుండు హరిజనసేవక సమితిశాఖకు పంపవలెను. ఈవిరాళములు తుదకు రాష్ట్రీయ కేంద్రస్థానమునకు చేర వలసియుండును. విరాళములను వసూలుచేయు ప్రతివారును కరపత్రములను, పుస్తకములను, హరిజన పత్రికలయొక్క ప్రతులను కావలసినన్నింటిని కూడ దీసికొనిపోయి అందరికిని యివ్వవలెను. స్థానికహరిజనసమితివారే అందుకగు ఖర్చును భరింపవలెను.

తర్వాత హరిజనుల నివాసస్థలములకు పోయి వాటిని శుభ్రపరుప వలసియున్నచో శుభ్రపరుప వలెను. హరిజనుల సభలనుకూర్చి హరిజనుల అవసరములను గుర్తింపవలెను. హరిజనులు తమను తాము ఎట్లు సంస్కరించుకొని అస్పృశ్యతా నివారణకు తోడ్పడవలెనో వారికి బోధింపవలెను. దినాంతమున సవర్ణులు హరిజనులు కలిసి సభలో కూడి అస్పృశ్యతను నిర్మూలించుటకును, హరిజన దేవాలయ ప్రవేశమునకు అనుమతినిచ్చు చట్టము త్వరగా కావలెనని తీర్మానింపవలెను. ప్రతీర్మానము సమ్మతముగా నెందుచోట్లలో వచ్చినచో శాఖలను ఏర్పరచి దేవాలయములను హరిజనులు ప్రవేశించుటకై తెరువవలెను.

ఈకార్యక్రమమునంతయుగూర్చి ఒక నివేదికను వ్రాసి కేంద్రసమితికి ఒకప్రతిని, మహాత్మునకొక ప్రతిని పంపవలయునని మహాత్ముడు గోరుచున్నాడు.

మన నిజాం రాష్ట్రమందుకూడ అఖిలభారత హరిజన సేవక సమితికి ఒకశాఖ, మదరాసు యొక్క ప్రోత్సాహమువలన, యేర్పడి కార్యము సాగించుచున్నది. ప్రథమ హరిజన దినము ఆచరింపబడిన సమయమున మన రాష్ట్రమందు ఆనాటికి మహాత్ముడేర్పరచిన కార్యక్రమమును సాగించుటకు ప్రోత్సాహమిచ్చుటకు ప్రస్తుత హరిజన సేవకసమితి వంటి సంస్థయేదియు లేకుండెను. ఇప్పుడట్టి సంస్థ యేర్పడినది కాబట్టి మేము చెప్పవలసిన దేమనగా, ఇచట హరిజనసేవకసమితివారు, మహాత్ముడు నిర్దేశించిన విధముగ, ఏప్రిలు ౩ం వ తేదినాడు రెండవ హరిజన దినము హైదరాబాదు నందును, నిజామురాష్ట్రమునందు వారి శాఖలు గల తక్కిన స్థలములలోను మహావైభవముగా జరుగునట్లు కర్తవ్యమని ప్రయత్నించి గాంధిమహాత్ముని ఆశీస్సులను బడయుదురుగాక. హరిజనసేవా సమితియొక్క శాఖలులేని గ్రామ, పట్టణములలో కూడ విద్యావంతులు కొందరైనను దీక్షగలరని నమ్ముచున్నాము.

ఈ సందర్భమున అవకాశముగ గొని మరియొక విషయమును చెప్పవలసియున్నది. వైరాజన్య ప్రాంతీయులకు సనాతనులు కొందరు సంఘభాంతులై, అస్పృశ్యత శాస్త్రసమ్మతమా కాదాయను విషయమును నిర్ణయించుటకు ఒక పండితసభను జరుపదలచి యున్నారట. ఈ విషయము సందిగ్ధావస్థను వీడి ఆనేకదినములు గడచినను వైరాజన్య ప్రాంతీయులకు సనాతనులు యింకను నిర్ణయము నపేక్షించుచున్నారు. నిజాం రాష్ట్రమునకు బయట గొప్ప గొప్ప పండితులును ధర్మశాస్త్రవేత్తలును గావించిన పూర్వపక్ష సిద్ధాంతములు వారి దృష్టికి రాకున్నవి. ఇచటి హరిజనసేవక సమితివారు వారి కిలవరమును పోగొట్టి సత్యమును వారిచే గ్రహించునట్లు చేయుటకు తగిన ప్రచారమును త్వరలో చేసి హరిజనోద్ధరణ కృత్యములో వారి సహాకారమును కూడ సంపాదింప గలరని ఆశించుచున్నాము

౧౨ మంది హిందువుల అరెస్టు

మత కలహ ఫలము

ఏప్రిలు ౧౩ వ తేదినాడు రాత్రి బొంబాయిలో యిదివరకు మత కలహములు జరిగిన నాగ్పాడ బూకు గార్డన్సులో మరల మత కలహము జరిగెను. ముగ్గురికి గాయములు తగిలెనని తెలుపబడినది. బొంబాయి గవర్నరుగారి సంరక్షక దళమునకు మహమ్మదీయుడు గాయములు తగిలినవారిలో ఒకడట. వెంటనే గాయములు తగిలినవారు ఆసుపత్రిలో చేర్చుకొనబడిరి. పోలీసువారు కలహాప్రదేశమునకు వెళ్లి కలహమాపిరి.

కలహమునకు కారణము యేదో చిన్న దిగానున్నది. ఒక హోటలులో యిద్దరు మహమ్మదీయులు తగవులాడుచుండగా దెబ్బను ఘనపడి బలిదిని ఆవేశముగా బోవుచుండెను. దాని నాగ్పాడ (బూకు గార్డన్సు) సమీపమున పరుగెత్తుచు తిరిగిపోవుచుండగా పోవునప్పుడు అచట గుంపులు కూడియున్న హిందూ మహమ్మదీయులు అది మత కలహముగా ఆలోచించి ఒకరిపై ఒకరు రాళ్లు ప్రయోగించుకొని రెండు పక్షములవారు పోట్లాడిరి.

ఏప్రిలు ౧౪ వ తేది మధ్యాహ్నము మరల హిందూ మహమ్మదీయులు నాగ్పాడ బూకు గార్డన్సులో ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకొని పోట్లాడిరి. మరల పోలీసులువచ్చి కలహమాపిరి. ఈసారి పోలీసులు గుంపులోనివారిని అరెస్టు చేసిరి. మొత్తము ౧౨ మంది హిందువులు అరెస్టుచేయబడిరి.

మున్సిఫ్ కోర్టు ఎన్నికము

ఔరంగాబాదులో ఒక మున్సిఫ్ కోర్టు నిర్మాణమున కు ప్రభుత్వము వారు దెబ్బ మం సిరా

పల్లెటూరి ప్రజల నివేదనము

నీలగిరి (నల్లగొండ)

(మా విలేఖరి)

కాలమాన స్థితి

[illegible]

[illegible]

పశువులు

[illegible]

[illegible] పాఠశాలలు ఉపాధ్యాయులు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఉపాధ్యాయుల—జీతములు

(౧) [illegible]

(౨) [illegible]

సప్తాహోత్సవము

నిజామాబాదు [illegible]

(మా విలేఖరి)

[illegible]

[illegible]

పోచమ్మగుడి ప్రాకారం గోడలు కట్టినందుకు ౭౦౦ రూపాయలు

[illegible]

(స్వంత విలేఖరి)

[illegible]

శ్రీరామ కల్యాణ మహోత్సవము

[illegible]

(మా విలేఖరి)

[illegible]

...స్తులను పంచిరిచ్చు ప్రయత్నము చేసిరి గాని అది ప్రాప్తి యగుటకు ఇరువురకు తిరిగి వీలు కొనసాగినది. పెండ్లినమూరుడు వివాహానంతరము తన గృహమునకు భార్యా సమేతుడై పురానికి వచ్చుటకు వేలాదిమంది జనము మార్గమునందే నిండిపోయి దర్శనమునకు యిబ్బంది జరిగెను.

జాబులు

గోకినేపల్లి గ్రంథాలయము

కేంద్రసంఘ ప్రకటన

ఈనెల ౧ వ తేదినాటి గోలకొండ పత్రికయందు మ. రా. శ్రీ కోటంచి చక్రధరరావు గారు గోకినేపల్లి గ్రంథాలయముపై ప్రభుత్వము వారు జరిపిన చర్యను గూర్చి కేంద్రసంఘము సమాధానము నొసగుటకై వ్రాసిన బహిరంగలేఖను చూచితిమి. ఈవిషయము యొక్క సమగ్ర వివరములు మాకు తెలియక పోవుటచే గోకినేపల్లి గ్రంథాలయ కార్యదర్శిగారికి వెంటనే వివరములు తెలుపవలసినదిగా లేఖ వ్రాసియున్నాము. సమగ్ర వృత్తాంతము లందినపిమ్మట ఈవిషయమునకు సంబంధించి వారితో ఉత్తర ప్రత్యుత్తరము జరిపిన తరువాత తెల్పబడును.

ఆంధ్రోద్యమ వ్యాప్తినిగూర్చియు ఉద్యమవిషయమున కేంద్రసంఘమునకును, ప్రభుత్వము వారికిని జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములను సందర్భానుసారముగ ప్రకటించుచునే యున్నాము. ఈ గ్రంథాలయవిషయమై కేంద్రసంఘము వారు ప్రత్యేకముగా సమాధాన మొసగవలసిన యవసరమంతగా కన్పించుట లేదు. ఆంధ్రోద్యమవిషయమున వివరములు తెలిసికొనదలచువారు కేంద్రసంఘ కార్యదర్శులతో కలసి తెలిసికొనవచ్చును.

సురవరము ప్రతాపరెడ్డి బి ఎ బి ఎల్,
మాడపాటి హనుమంతరావు
కార్యదర్శులు

ప్రజాపక్ష విద్యా మహాసభ

ఒక విద్యాభిమాని

నిజాం రాష్ట్ర ప్రజాపక్ష విద్యామహాసభ యొక్క ప్రథమ సమావేశము జరుగుటకు కావలసిన అనుమతి ప్రభుత్వముచే నిరీక్షింపబడుచుండినట్లు తెలియవచ్చినది. ఈ సంవత్సరములో కూడా అంగీకారము ఇంకను లభించదా? కార్యనిర్వాహక సంఘ మేమి చేయుచున్నది? లేక ఇంకను ప్రభుత్వపు అంగీకారమునకే వేచియుండవలెనా?

ఇంకను ఎక్కువ కాలము ఆలస్యము చేయుటవలన నష్టమే కలుగును. ఇక్కడ ఏర్పాటులు జరుగు టెప్పుడు? ఈవిషయములో స్థాయి సంఘమువారు తగినంతశ్రద్ధ వహించుచున్నట్లు కానరాదు. ప్రభుత్వమువారిని తొందర పెట్టినచో వారు తప్పక సెలవు నొసగగలరు. ఈవిషయమున స్థాయిసంఘ కార్యకర్తలను కోరుచుంటిమి. కనుక త్వరితముగ ఏర్పాటులు జరిపి సభను జరుపుటకై ప్రయత్నించవలసినదిగా కోరుచున్నాము.

తృతీయాంధ్ర మహాసభ లెక్కలు

ఈవిషయమై గోలకొండపత్రికలో వచ్చిన లేఖను కేంద్రసంఘమువారు చూచియున్నారు. అప్పటి సభాధ్యక్షులగు శ్రీయుత వరదరాజుగారు ఈవిషయమున వ్రాసియుండిరి. తామును ప్రత్యేకముగా లెక్కలను పంపవలసినదని కోరియున్నాము. ఈవరకే లెక్కలు ప్రకటించినారు. ఆంధ్రమహాసభ అన్యథా భావించరాదు.

ఆంధ్రుల యుచిత విరాళములు

దీని సహాయార్థము వేయబడిన ఇంగ్లీషు నాటకము వలన వచ్చిన వసూళ్లను గురించి గోలకొండపత్రికయందు కొందరు ప్రశ్నించియున్నారు. ఈవిషయమున శ్రీయుత జి. సూర్యప్రకాశరావుగారిద్వారా తెలుపవలసిన లెక్కలు యుండెను. దీని మొత్తము నుమారు రెండువందల రూపాయలు. శ్రీయుతులు జనార్దనరావు గారు ట్రాన్సుఫరు అయినందువలన ఆలస్యమైనది. వారివద్దనుండి వచ్చినవెంటనే వివరములు ప్రకటింపబడును.

సురవరం ప్రతాపరెడ్డి
మాడపాటి హనుమంతరావు
కార్యదర్శులు

నల్లగొండ

కేంద్రసంఘ సమావేశము ఎప్పుడు?

మ. రా. రా. ని. శా. ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శులుగార్ల సన్నిధికి
మహాశయులారా!

కేంద్రసంఘము ఏర్పరుపబడి సుమారు పదిసంవత్సరములు గతించినవి. సంఘనిబంధనలలో గ్రామసంఘములు తాలూకాసంఘమునకు, తాలూకాసంఘములు జిల్లాసంఘములకును, జిల్లాసంఘములు కేంద్రసంఘమునకు, ప్రతిసంవత్సరము చైత్రమాసమునందు సభ్యుల నెన్నుకొనవలయునను నియమమొకటి గలదు. అయినను, గ్రామ, తాలూకా, జిల్లా సంఘములు సక్రమముగా ఏర్పడనందున, కేంద్రసంఘ కార్యదర్శులే వివిధసంస్థల సంఘముల ప్రతినిధుల నాహ్వానించుచుండిరి. ఆప్రతినిధులే రాబోవుసంవత్సరమునకు కేంద్రసంఘ సభాసదుల నెన్నుకొనుటయును, ఆదాయవ్యయముల నిర్ణయించుటయును జరుగుచుండెడిది. దీనినిబట్టి కేంద్రసంఘమనగా వివిధసంస్థల సంఘముల ప్రతినిధులచే ఎన్నుకొనబడిన కార్యనిర్వాహకవర్గమని మనము గ్రహింపవలెను. ఇట్టి ఎన్నికలకే కేంద్రసంఘ సమావేశమని యు స్పష్టమగుచున్నది.

దేవరకొండలో ద్వితీయాంధ్ర మహాసభ జరిగినప్పుడు కేంద్రసంఘముయొక్క ఆరవ సమావేశము జరిగి రెండుసంవత్సరములు దాటిపోయినవి. రెండుసంవత్సరముల క్రిందట ఎన్నుకొనబడిన కార్యనిర్వాహకవర్గమువారే ఇప్పటికిని అధికారము వహించియున్నారు. ఇక్కెంతకాలము అధికారము వహించెదరు? మరల ఎన్నికలు జరుగకపోవుటకు కారణమేమి?

ఒకవేళ ఆంధ్రమహాసభలో వాటి కేంద్రసంఘసమావేశము జరుపదలంచియుంటిరో? అట్లు తలంచుటకు కారణమేమో నా సామాన్యబుద్ధికి గోచరించుటలేదు. ఏలన, ఆంధ్రమహాసభకును కేంద్రసంఘ సమావేశమునకు సంబంధము లేదని మనవిచేయుచున్నాను. కేంద్రసంఘ మేర్పడి పదిసంవత్సరములుగడచినవి. ఇదివరకు ఆరు సమావేశములు ఆయినవి. కానున్నది ఏడవ సమావేశము. ఆంధ్ర మహాసభయన్ననో మూడుసంవత్సరముల క్రిందట ఏర్పడినది. రెండుసమావేశములు మాత్రమే జరిగినవి. జరుగనున్నది మూడవసమావేశము. ఆంధ్ర మహాసభకు ప్రభుత్వమువారి అనుజ్ఞ లభించవచ్చును, లభించక పోవచ్చును. లేదా మరికొంతకాలమునకు లభించవచ్చును. అంతవరకు కేంద్రసంఘ సమావేశమును నిలిపియుంచుట నియమములను కలుషితపరచుటయే యగుచున్నది.

కనుక ప్రార్థించునదేమన, ఎప్పటివలెనే వివిధసంస్థల సంఘముల ప్రతినిధులను, అనగా, గ్రంథాలయసంఘములు, ఆంధ్రజనసంఘములు, వర్తకసంఘములు, రైతుసంఘములు పరిశ్రమలకు సంబంధించిన సంఘములు, రెడ్డిజనసంఘములు, వెలమజన సంఘములు, ఆదిహిందూసంఘములు, మున్నగువానివిశ్వమున ప్రతినిధుల నాహ్వానించి కేంద్రసంఘముయొక్క ఏడవ సమావేశమును జరిపి, శ్రీముఖసంవత్సరమునకు క్రొత్త కార్యనిర్వాహకవర్గమును, అనగా కేంద్రసంఘ సభాసదుల నెన్నుకొనుటయు ఆదాయవ్యయములను నిర్ణయించుటయు, కార్యవిధానమును సూచించుటయు మున్నగు ఏర్పాటులను నేయింపగలరని ప్రార్థించుచున్నాను, లేకున్న ప్రత్యుత్తరమైనను దయచేయ ప్రార్థన.

విధేయుడు
ఒక సంఘప్రతినిధి

భారత వాణిజ్య మండలి సమాహార షష్ఠ్వార్షిక సమావేశము

వివిధ విషయముల వివరములు

భారత వాణిజ్యమండలి సమాహారము యొక్క షష్ఠ వార్షిక సమావేశము ఏప్రిలు ౧౬ వ తేదీనాడు ముగిసెను. తెల్లపత్రముపైని చర్చ మాత్రము కొంత తీవ్రవాదము జరిగెను. కాని మహమ్మదు హాజ్బుల్లా హీరాచందుగారి తొల్యాంగ ఉపన్యాసములో నైన చర్చలలో వాణిజ్యమండలి సమాహారము తెల్లపత్రమునుండు ఆక్షేపణలను మార్చవలెనని స్పష్టపరచి వాదమును అంతమొందించిరి. తెల్లపత్రమును గూర్చిన తీర్మానము మహిళా బాలికా సర్కారువారు ప్రతిపాదించిరి. దీనిని తెల్లపత్రము తప్పుచున్నదనియు అందు తెలుపబడిన రాజ్యాంగము వలన ఇండియాలోని రాజకీయ జీవితము నాశనము చేయు ప్రతిబంధకము లేర్పడునదనియు, అంతేగాక బ్రిటిషువారికి గూడ అంగీకారము కాదనియు తీర్మానములో నుండెను.

గాంధిమహాత్ముని తదితర రాజకీయనిర్బంధితులను విడుదల చేయవలెనని మరియొక తీర్మానములో నుండెను. ప్రపంచార్థిక మహాసభలోను ప్రపంచ మార్గముల మహాసభలోను భారతదేశమునకు ప్రతినిధులను ఏర్పరచవలెనని మరి కొన్ని తీర్మానములలో నుండెను. ఇతర వ్యాపార మార్గములకు సంబంధించిన విషయమై కొన్ని తీర్మానములు చేయబడెను.

సిలోను ప్రభుత్వములో వాణిజ్య శాఖా మంత్రియగు పెరిసుందరము గారు సమావేశములో ఉపన్యసించి ఆహారము, ధనము, మతము, వాణిజ్యము మున్నగు ఇండియాకును సిలోనుకును అనేక శతాబ్దములనుండి యుండిన సంబంధమును గూర్చి ముచ్చటించిరి. ప్రస్తుతము సిలోను యిండియానుండి కొనవలసిన వస్తువులు ఇండియా సిలోనునుండి కొనుటలేదనియు, సిలోను వస్తువులపై విధించు సుంకములను తగ్గించియుండినచో సిలోను టెంకాయ సరకును కొనవచ్చుననియు సుందరము గారు చెప్పిరి.

చౌక దిగుమతుల నిషేధ శాసనము

ఇండియాలో నాలుగుదిక్కుల నుండి వాణిజ్య సంఘములు ఇండియా ప్రభుత్వమునకు పంపిన మొఱలు ఫలించినవి. జపాను చౌక దిగుమతులతో ఇండియాలోని పరిశ్రమలను నాశనము చేయుచున్నదని, నూతన పరిశ్రమలను కల్పించవలెనని, క్రొత్త మిల్లుల యజమానులును యితర వ్యాపారస్థులును యిండియా పరిశ్రమలను జపాను పోటీనుండి రక్షించవలసినదని మొఱపెట్టుకొనిరి. ఆ మొఱల ఫలితముగా వాణిజ్య శాఖా మంత్రియగు సర్ జోసెఫ్ భోరుగారు చౌకదిగుమతుల నిషేధశాసనము నొకదానిని తయారుచేయించి ఏప్రిలు ౭ వ తేదీనాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టించిరి.

దానిపేరు ౧౯౩౩ వ సంవత్సరపు పరిశ్రమ రక్షణచట్టమని పెట్టబడినది. అది ౧౯౩౪ మార్చి ౩౧ వ తేదీవరకు అమలులో నుండును. ఇండియాను యితర దేశములు గాని బ్రిటిషు యిండియాను మిక్కిలి చౌకగా వస్తువులను దిగుమతి చేయుటవలన బ్రిటిషు యిండియాలోని ఏ పరిశ్రమకుగాని నాశము కలుగవచ్చునని మంత్రులతో ఆలోచించి రాజప్రతినిధిగారు అభిప్రాయపడుదురని, అప్పుడు రాజప్రతినిధిగారు చట్టము ననుసరించి తమ యిష్టము వచ్చినంతవరకు దిగుమతుల సుంకములను పెంచవచ్చును.

ఏప్రిలు ౧౨ వ తేదీనాడు అసెంబ్లీవారు మహోత్సాహముతో ఆమోదింపబడినది. ఈ చట్టమువల్ల యివ్వబడిన అధికారము ప్రభుత్వమువారు వివేకముతో సద్వినియోగించగలరని తోచుచున్నదని చెప్పినారు. ఇట్లు అవసరముగా ఈ చట్టము ప్రకటింపబడినదనియు, తర్వాత మరికొంతకాలమునకు ప్రభుత్వమువారు ఇంకొక మసోదాను ఏర్పరచవలెనని యొక ప్రభుత్వ సభ్యుడు తెలిపెను.

అల్వారులో మరల గలభా

ఏప్రిలు ౧౩ వ తేదీనాడు అల్వారు నగరములో మరల గలభా యొకటి జరుగునట్లు భయముగ నుండెనని అల్వారువార్తలు తెలిపెను. అందువల్ల ఆ సామంతరాజ్యము భద్రముగనుంచి సేనలు మిలిటారీ దుకాణములను, ఒకవేళ గలభా జరుగునట్టుండేయెడల, దానిని అణచుటకు ముందుగా బందోబస్తుగ నుండుటకై పంపబడెను. ఇప్పుడు నెమ్మదిగానే యున్నదట.

ఛగన్‌లాల్ నారాయణ్‌జీ అత్తరువ్యాపారము

మహబూబుగంజ్ హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ విదేశీ అత్తరులు తైలములు అగరుబత్తీలు కంకుమపూవు చామోసబ్బులు జర్దా మొదలగునవి అమ్మబడును.

"వశీకర లేహ్యమా?"

వారకాంతలకైన లొంగదీయును.



అరగంటలో వీర్యమును గట్టిపరచును సింహముతో పోరాడుచున్నట్లు బలమొసంగును. రక్తమును శుభ్రపరచును. పురుషులకును ఉల్లాసమును కలిగించును సుఖజాడ్యములు చెంతచేరనీయక అటంకపరచును. మహారణ్యములలో నివసించు యోగీశ్వరులచే గ్రహింపబడిన చిన్నచిటక హిమాలయ పర్వతపు మూలికలు, అంబరు, శిలాజిత్తు, కస్తూరి, బంగారం మొదలయిన అనేక వస్తువులచే సిద్ధపరచితిమి. రసవిషగంధకాదులు చేరియుండలేదు. ప్రాణమునకు రక్తమే ఆధారము. అది చెడిన అనేకరోగములకు తావిచ్చును. స్త్రీపురుషులువాడి, దీనిలోనున్న మహత్ప్రభావమును అదరింతురుగాక. ఎక్కువగా వర్ణించుట అనవసరము. గుణములేదన్న వారిడబ్బు వాపసుచేతుము, క్యాటలాగు ఇనాం ౩౦ రోజులకు తు ౩౦ లు డబ్బి రు ౩ లు. పథ్యములేదు. ౨ డబ్బిలకైన పోస్టేజి ఉచితము. సెగరోగమునకు ఐస్మగట్యాబులు, ౩౦ రూ ౨-౦-౦ పనాటిరోగులైన బాగుపడుదురు.

డాక్టరు వి. ఎస్. మూర్తి అండుకో, చికాకోల్, (గంజాం జిల్లా)

దిగంబర యోగీ మహాత్మునిచే కనిపెట్టబడినది !!

భారతీయులకు మంచితరుణము !

మించిన విచారించకపోరు !!

లోకప్రఖ్యాతివడసిన బంగారు మంత్రకవచములు.

భూమండలమున యెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మాకవచమొక నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహామంత్రముచే కోరిన కోరికలు కొనసాగవు? సందేహమున్నవారికి యీసమయము దాటిపోయినవెనుక విచారించుట వింతగాదు. బ్రహ్మరాక్షసులు, శాకినీ, ఢాకినీ, బాలారిష్టములు ఈకవచము ధరించిన బాసిపోవును గొడ్డురాండ్రకు సంతానమును, బీదలకు ధనమును, నిరుద్యోగులకు పదుద్యోగమును విద్యార్థులకు తెలివితేటలును, విటకాండ్రకు వశీకరణమును, వేశ్యలకు నారోగ్యమును, రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చు ఇంతకన్న వేరే దివ్యౌషధము లేదు. కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును. వేలకొలది యోగ్యతాపత్రములు మావద్దకలవు మహామహులు పూర్వులలో యెట్టిశక్తి వైనను గలవని పురాణములు శోధించువారికి తెలియకపోదు. త్రిశంకుని విశ్వామిత్రుడు మహామంత్రశక్తిచే స్వర్గమునకు బంపకలిగెను. విశ్వామిత్రుడు మాపూర్వుడని యెల్లరెరింగిన విషయమే. యీసమయము మించిపోయినచో దొరకుట అసాధ్యము.

బ్రాహ్మణ సంఘము బంగారు హాన్‌మాన్ కవచము ఖరీదు రూ ౫-౦-౦ వెండిది ౩-౦-౦

డిటో రాగిది ౨-౮-౦

ప్రసిద్ధి కామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలుఖర్చు ౮-౦-౦

పండిట్ ఆర్యవైశ్యాశ్రమము, నాగావళీవద్దు

చికాకోల్ సిటీ (గంజాం జిల్లా)

వివిధవార్తలు

అమెరికాలో మొదటి స్త్రీమంత్రి

[illegible]

[illegible]

అల్పహత్యకు [illegible]

[illegible]

[illegible] చూచి వరించుట

[illegible]

క్రొత్తవధువుకు వీరావేశము

[illegible]

[illegible]

౪౦ నిII లు పూడ్చబడి బ్రతికి యుండుట

[illegible]

క్రొమ్ము మొలచిన ముసలమ్మ

[illegible]

సమదర్శని.

కబుర్లు కూసెదు

గ్రామము (సోమరుపేట్ల)కు దగ్గర [illegible] ఒక సంఘమేర్పడినదని తెలియుచున్నది. [illegible]

త్రిశూలధారి పిచ్చిచేష్టలు

[illegible]

౪౪ పికెట్లు. అరెస్టు

[illegible]

[illegible]

పత్రికా ప్రతినిధులతో సరోజిని గారి సంభాషణము

ఏప్రిలు ౧౨ నాడు ఎజువాడ చెఱసాల నుండి విడుదలయై పూనా యక్స్ప్రెస్సులో బొంబాయికి వచ్చియుండిన సరోజినీ నాయుడు తాజ్‌మహాలు హోటలువద్ద పత్రికా ప్రతినిధులకు దర్శనమిచ్చి వారడిగిన అనేక ప్రశ్నలకు ప్రత్యుత్తరమును చెప్పెను. ప్రయాణము వలన డస్సియున్నను ఆమె ఉల్లాసముతో అరగంటసేపు మాట్లాడెను. పత్రికా ప్రతినిధులు కనబడగానే, "నేను త్వరలో మరల ఎఱవాడ చెఱసాలకు పోయెదను" అని చెప్పెను.

గాంధి మహాత్ముని గూర్చి అడిగిన ప్రశ్నలకు సరోజిని "గాంధిగారు మంచి ఆరోగ్యముతోను ఉత్సాహముతోను ఉన్నారు. వారి ముఖ్య హరిజనులు, హరిజనుల క్షేమమును గూర్చియే వారెల్లప్పుడు చింతించుచున్నారు. వారిని నేను విముక్తురాలనైనను వారితో రాజకీయముల గూర్చి నేను మాటలాడ లేకపోతిని. తమ స్వాతంత్ర్యమునకు ఏర్పరుపబడిన హద్దులను జవదాటక వారతి జాగ్రత్తతో మెలగుచున్నారు. అందువల్ల మేము రాజకీయముల గూర్చి మాట్లాడలేము. అప్పుడప్పుడు వారు తమాషాగా మాట్లాడు చుందురు."

శాసనోల్లంఘన వ్యాపారమును మానివేయు సూచనయేమైన గలదాయని యడుగగా, సరోజిని, "నాకెట్లు తెలియును? ఇప్పుడు శాసనోల్లంఘన వ్యాపారము జరుగుచున్నదో లేదో మీరే చెప్పవలెను. 'టైమ్సు ఆఫ్ ఇండియా,' 'ఇలస్ట్రేటెడు వీక్లి టైమ్సు' తప్ప నాకు యితర వార్తా పత్రికలేవియు ఈయబడలేదు. మా మనస్సులు శుభ్రముగా ఏమిలేనివిగా నుండవలెనని మాకు చెప్పినారు. సత్యాగ్రహులకు విధించిన నిబంధనలను నేను నుంచి సత్యాగ్రహివలెనే అనుసరించినాను. అందువల్ల నామనస్సు వట్టిదిగా నున్నది. అందులో ఏమియు వ్రాయబడి యుండలేదు. అది తెల్లకాగితము" అని చెప్పెను.

తెల్లకాగితమును గూర్చి సంభాషించునప్పుడు "మొదట నేను అంతయు చక్కగా పరిశీలింపవలసి యున్నాను. వెంటనే దానిని దూషించుటకు నేను సన్నగా మాటలను వెదకిపెట్టు కొనలేదు. నేను చదువని దానినిగూర్చి పల్కుటకు నావద్ద సిద్ధముగా మాటలేమియు లేవు" అని సరోజిని చెప్పెను.

హరిజనోద్ధరణ వ్యాపార విషయమున ప్రశ్నించుచు ఒకరు "మహాత్మునివలె రాజకీయములను వదలుకొని పూర్తిగా హరిజన సేవయే చేయుచుందురా" యనియడిగిరి. అందుకు సరోజిని ఆవిషయమున తనకేమియు తెలియదని చెప్పెను. మీరు హరిజన సేవకై ఎక్కువకాలము వినియోగించెదరాయని ఒకడడుగగా, సరోజిని దేవి "నేనిప్పటికే చాలాకాలమును ప్రధానహరిజనుని కై వినియోగించితిని," అనిచెప్పెను.

"శాసనోల్లంఘన వ్యాపారమును గూర్చి నీ యభిప్రాయమేమి?" అనియొకరడుగగా, "అసలు పరిస్థితులను పరిశీలింపకయే ఏదో ఒక అభిప్రాయమును చెప్పునంతగర్వము నాకు లేదు. నామనస్సు తెల్లకాగితమంత తెల్లగానున్నది" అని సరోజిని చెప్పెను. "మీరుశాసనోల్లంఘనమును నడపెదరా? అను ప్రశ్నకు "దానినినడుపుటకుకాంగ్రెసు ఉన్నది అను విషయము నాకు తెలువదు" అనుజవాబు నిచ్చెను. దేశమంతయు శాసనోల్లంఘన వ్యాపారముతో విసుగెత్తిపోయినదనునది నిజమేనా?" "దేశములో ఒకభాగముతో నాకువిసుగెత్తిపోయినది. అదేదనగా పత్రికలు. నేనుదేశమునకు బయట, అనగా జైలులో నుంటిని దేశమువిసుగెత్తిపోయినది లేనిది నాకేలాగు తెలియును గనుక. ఒక్క సంవత్సరము నేను ప్రపంచమునకు వెలనేయుంటిని. నాకు పూర్తిగా దానితో సంబంధములేదాయె నేను మరల మానవత్వమును పొంది, నాగరికురాలనై, శిక్షితత్వమునుండి తొలగిననే గానిఏమిచెప్పుటకుగాని నాకుదెలియదు. సాధారణముగా నేను నామిత్రులతోను తోడివారితోను మాత్రమేగాక విశేషించినాను విరుద్ధమైన అభిప్రాయములుగల వారితోనే మాట్లాడెదను. నావిరోధులతో మాట్లాడుట నాకొకమతము," అని సరోజినీదేవి జవాబిచ్చెను.

జైల్లవెలుపలనున్న కాంగ్రెసు వారి నందరిని పిలిపించి అనీగారొకచోట చేయదలచిన మహాసభకు మీరు పోయెదరా అను ప్రశ్నకు సరోజిని నాయుడు, "నేను సర్వపక్ష మహాసభకు పోయెదను. సర్వపక్ష మహాసభ కొరకు దానిని సమావేశ పరుపవలెను. దానిని ఇంక దేనికి కాకపోయినను అధమ పక్షము సాంఘిక సమస్యాపరిష్కరించుటకైనను [illegible] ముఖ్యమైనది [illegible] మొదటి అది కానిచో ఏదియు ముందుకు పోవజాలదు" అని జవాబిచ్చెను.

హా జనోద్ధరణ వ్యాపారమును గూర్చి ఆమె అభిప్రాయము నడుగగా సరోజినిదేవి అది ఒకకేమియు క్రొత్తగాదనియు, తన జీవితమంతయు అందుకే సమర్పితమైనదనియు చెప్పెను. హరిజనులకు మహాత్ముడేదైన సందేశ మిచ్చినాడా యని యడుగగా "ఎందుకు? వారే సందేశము. ప్రధాన హరిజనులు వారే ఏమియు సందేశమంపనవసరములేదు" అని చెప్పెను. కాంగ్రెసు నాయకులు దేవాలయ ప్రవేశపు చిత్తు చట్టములను అసెంబ్లీలో ప్రవేశపెట్టుటకు ఒత్తిడిచేయుట వారి శాసన సభా బహిష్కార సిద్ధాంతమునకు విరుద్ధము కాదా యను ప్రశ్నకు ఆ విషయమున తాను చెప్పవలసిన అభిప్రాయ మేదియు లేదనెను.

సరోజిని నాయుడు తాజుమహాలు హోటలులో రెండు మూడు రోజులుండి పిమ్మట హైదరాబాదుపోవును. హైదరాబాదులో ఆమె భర్త జబ్బుతోనున్నాడని ఆమెకు తెలిసినది.

(STAMP)

Printed and published by G, Rama Krishna Reddy at the Golconda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy